# ద్రవిడ వర్సిటీలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

**గుడుపల్లె:** ద్రవిడ వర్సిటీలో శ్రీ కృష్ణ దేవరాయల 546వ జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు. వర్సిటీలోని శ్రీకృష్ణ దేవరాయ ల విగ్రహానికి వర్సిటీ వీసీ సత్యనారాయణ పూలమాలలు వేశారు. అనంతరం శ్రీకృష్ణ దేవరాయలు రాజ్యపాలను గురించి వివరించారు. అనంతరం టీటీడీ భక్తి ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మోడసాని మోహన్ మాట్లాడారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో ప్రజల సౌకర్యార్థం చెరువులు కట్టి నీటిని నిల్వ చేసి పంటలు పండించేందుకు అనువు చేశారు. రాజ్య పాలన శ్రీకృష్ణ దేవరాయల నాటి కవు లు ప్రజలకు అవసర మైన కవిత్వాలను రాసి అంకితం చేశారన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ద్రవిడ వర్సిటీలోని శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

సాక్షి Fri, 17 February 2017
epaper.sakshi.com//c/16918280

ఈనాడు E-PAPER Chittoor - 17th February 17 - Page 02

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి

**ద్రవిడ వర్సిటీ (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే:** శ్రీకృష్ణదేవరాయల పాలనలో రతనాలు రాశులుగా పోసి అమ్మేవారని తితిదే శ్రీనివాస భక్తి వాఙ్మయ ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్ అన్నారు. స్థానిక ద్రవిడ విశ్వవిద్యాలయంలో గురువారం శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా జరిపారు. వర్సిటీ భాషా భవన్ వద్ద స్థాపించిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాషా భవన్ సెమినార్ హాల్‌లో జరిగిన సభలో డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ నేడు స్త్రీ విద్యపై ఎన్నో పథకాలు, ప్రోత్సాహకాలు అందిస్తూ ప్రచారం చేస్తున్నామని, శ్రీకృష్ణదేవరాయల కాలంలోనే స్త్రీలు దిగుడు బావులు, చెరువుల నుంచి నీరు తెచ్చుకుంటూ ప్రబంధ పద్యాలు వల్లె వేసేవారని తెలిపారు. ఉపకులపతి ఆచార్య ఈడిగ సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య తిరుపతి రావు, ఎస్వీయూ ఆచార్యులు చిట్రాజు గోవిందరాజులు, ఆచార్య శ్రావణ్‌కుమార్, ఆచార్య దేవకి, జాతీయ సేవా పథకం సమన్వయకర్త వేణుగోపాల్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.



వేడుకలో పాల్గొన్న మేడసాని మోహన్, వీసీ ఆచార్య సత్యనారాయణ తదితరులు











